తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
30 జనవరి 2026
పేజీలు : 12
Follow :

# భూగర్భ జలాల రక్షణ
# అందరి బాధ్యత



## - గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ,జనవరి 29(జనం సాక్షి);** భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని,నీటి ఎద్దడి నివారణకు భూగర్భ జల వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. కేంద్రీయ భూగర్భ జల బోర్డు,జలశక్తి మంత్రిత్వ శాఖ,జల వనరులు,నదీ జలాల అభివృద్ధి,గంగా పునరుజ్జీవ విభాగం ఆధ్వర్యంలో గురువారం గద్వాల ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లాలోని సంబంధిత శాఖల ఇంజనీర్లు,క్షేత్ర, సాంకేతిక సహాయకులకు భూగర్భ జలాలను సంరక్షించుకోవడంపై నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భూగర్భ జలాల సంరక్షణకు సంబంధిత శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తారని,వాటి ఫలితాలు క్షేత్రస్థాయిలో అమలు కావడానికి జల వనరులను కాపాడుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించి, నిర్వహించడానికి ప్రధానంగా ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక పెద్ద ఎత్తున ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించి నది జలాలను ఒడిసి పట్టుకున్నట్టే, అంతరించిపోతున్న భూగర్భ జలాలను కాపాడుకునేందుకు ఇంకుడు గుంతలు,నీటి కుంటలు,తదితర నిర్మాణాలు ఉపయోగపడతాయన్నారు.జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో వేసవిలో నల్లాల ద్వారా నీటి సరఫరా తగ్గిపోతోందని అలాంటి సమయంలో భూగర్భ జలాలను వినియోగించుకోవడానికి అవకాశం ఉందన్నారు. విదేశాల్లో నీటి సంరక్షణకు అనుసరిస్తున్న పద్ధతులు సాంకేతికతతో ముడిపడి ఉంటాయని, మనదేశంలోనూ ఈ విషయంలో పెద్ద ఎత్తున అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలు,ఇలాంటి శిక్షణ కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలు సద్వినియోగం చేసుకొని జిల్లాలో భూగర్భ జలాలను పెంచేందుకు సంబంధిత అధికారులు,సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ కృష్ణ, తుంగభద్ర నదుల మధ్యన ఉన్న మన జోగులాంబ గద్వాల జిల్లాలో భూగర్భ జలాలను సంరక్షించుకోవడానికి నదుల నీటి వినియోగంపై పూర్తి అవగాహనతో ముందుకెళ్లాలన్నారు. మిగతా 11లో..

# ఖిల్లాలో భూ తగాలతో వక్తులపై కర్రలతో దాడి

**చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన బాధిత కుటుంబ సభ్యులు**







**ఖిల్లా ఘనపురం, 29, జనవరి, (జనం సాక్షి):** ఖిల్లా ఘనపురం భూ తాగదాలతో రైతులపై దాడి చేసిన సంఘటన మండల కేంద్రం చోటు చేసుకుంది వివరాలకు వెళితే మండల పరిధిలోని మల్క్ మియాన్, వెంకటాంపల్లి రైతులు భూమి సర్వే నెంబర్ 169, మిగతా సర్వే నెంబర్ లో గల 11 ఎకరాల భూమి విషయం లో ఇరు వర్గాలకు గత కొన్ని సంవత్సరాల నుండి భూ తాగధాలు జరుగుతున్నాయి. ఈ విషయమై గురువారం తాగదలో లో ఉన్న వ్యవసాయ భూమిలో ఇరు వర్గాలకు మాట మాట పెరిగి వెంకటాంపల్లి గ్రామానికి చెందిన కొందరు మల్క్ మియాన్ పల్లి గ్రామ రైతులు అయన సత్తి రెడ్డి, ఎల్లా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, మేఘా రెడ్డి, ల పై కర్రలతో తీవ్రంగా దాడి చేశారు, ఈ దాడిలో మేఘా రెడ్డి కి తలకు తీవ్ర గాయమై రక్త స్రవం అయింది, శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి కి చెయ్ విరిగింది,సత్తి రెడ్డి మిగతా వారికీ తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పోలీస్ వారు వెంటనే స్పదించి మా పై దాడి చేసిన వారిపై కేసులు నమోదు కఠిన చర్యలు తోసుకోని మాకు తాగు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు.

# ర్యాండమైజేషన్ ద్వారా ఎన్నికల కేటాయింపు ప్రక్రియ పూర్తి

**-జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**

**గద్వాల నడిగడ్డ,జనవరి 29(జనం సాక్షి);** మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ సిబ్బందిని మొదటి ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. గురువారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్‌లో మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి మొదటి ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గద్వాల,అలంపూర్,అయిజ, వడ్డేపల్లి మునిసిపాలిటీల్లో మొత్తం 77 వార్డులకు నిర్వహించనున్న ఎన్నికల కోసం 189 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.వీటిలో విధులు నిర్వర్తించడానికి పీఓలు 189,ఏపీఓలు 189,ఓపీఓలు 567 మొత్తం 945 సిబ్బందిని మొదటి ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఒక్కో మున్సిపాలిటీకి ఎన్నికల కోసం అవసరమైన పోలింగ్ అధికారులను



ర్యాండమైజేషన్ విధానంలో కేటాయించినట్లు తెలిపారు.పోలింగ్ కేంద్రాలకు పారదర్శకంగా ఎన్ఐసి సాఫ్ట్ వెర్ వినియోగిస్తూ ఆన్లైన్ లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎన్నికలను పరదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఎన్నికల సిబ్బంది రమేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ గుడి వద్ద జూదం

**8 మంది అరెస్ట్**

**రూ.46,852 నగదు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం**



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 29 (జనం సాక్షి):** మెదక్ జిల్లా శంకరంపేట్ (ఏ) మండలం పరిధిలోని మైసమ్మ గుడి వద్ద జూదం ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించి 8 మందిని అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు ఈ దాడి చేపట్టినట్లు తెలిపారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ సీఐ ఆధ్వర్యంలో మైసమ్మ గుడి సమీపంలో బొమ్మా బోరుసు (జూదం) ఆడుతున్న వ్యక్తులపై దాడి చేశారు. ఈ దాడిలో 8మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండిమిగతా 11లో..

# ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులు వెంటనే ప్రారంభించాలి

**రాయిచెడ్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల**



**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**

ఉప్పునుంతల జనంసాక్షి : అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఉప్పునుంతల మండలం రాయిచెడ్ గ్రామంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కోసం ఎంపిక చేసిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం పరిశీలించారు. రూ.200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా మిగతా 11లో..

# అసాంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి

**- జీవన శైలి వ్యాధుల నివారణపై అవగాహన కలిగించాలి - జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్**





నాగర్ కర్నూల్ జనవరి 29 (జనంసాక్షి): 30 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికి రక్తపోటు, మధుమేహము, నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయాలి అని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ తెలిపారు. గురువారం నాడు తెలకపల్లి మండలంలోని ఆలేరు గ్రామంలో గల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిఎంహెచ్ఓ ఎంఎల్ హెచ్‌పి, ఏఎన్ఎంల అసాంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ ఫాలో అప్ రిజిస్టర్ పరిశీలించారు. ఎన్ సిడి పోర్టల్ లో నమోదు చేసిన డేటాను, అధిక రక్తపోటు మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రతినెల ఇస్తున్న మందుల వివరాలను, వారి రక్తపోటు, రక్తంలో షుగర్ రీడింగ్స్‌ను పరిశీలించారు. ప్రతినెల మందులు ఇవ్వటంతో పాటు వారికి ఆరోగ్యకరమైన జీవన శైలి, రక్తపోటు మధుమేహ వ్యాధి నియంత్రణలో లేకపోతే కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కలిగించాలని క్షేత్ర సాయి సిబ్బందికి సూచనలు చేశారు. తెలకపల్లి మండలంలోని బొప్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. బొప్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల నిలువలను, ఓపి రికార్డులను పరిశీలించారు. తదనంతరం పెద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హాజరు పట్టికను పరిశీలించారు. ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్షలు, ప్రతిరోజు టీ డయాగ్నస్టిక్ హబ్ కు పంపిస్తున్న రక్త పరీక్షలను తనిఖీ చేశారు. ప్రతి గర్భవతి కి12 వారాలలోపు సికిల్ సెల్ అనీమియా పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలి, థైరాయిడ్ ప్రొఫైల్ కొరకు రక్త నమోనాలను టీ డయాగ్నస్టిక్ హబ్ కు పంపాలని ల్యాబ్ టెక్నీషియన్‌కు సూచించారు. గర్భవతుల ఈడిడి (ఎక్స్పెక్టెడ్ డేటా డెలివరీ) క్యాలెండర్‌ను పరిశీలిం చారు. బొప్పపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి డాక్టర్ నాగేశ్వరి, నర్సింగ్ అధికారి కిరణ్మయి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.



## అనుకుంటే కానిది ఏమున్నది..!

**కరాటే నైపుణ్యాలతో అబ్బురపరుస్తున్న ఆకునూరు విద్యార్థులు**

చేర్యాల (జనంసాక్షి) జనవరి 29 : అనుకుకుంటే కానిది ఏమున్నది అన్నట్లుగా వయస్సుతో సంబంధం లేకుండా ఆకునూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు కరాటే శిక్షణ పొందుతూ ప్రతీ రోజు కరాటే రాష్ట్ర ముఖ్య శిక్షకులు డా. ఎంఎస్ పాషా నేతృత్వంలో విద్యార్థులు కరాటేలోని వివిధ నైపుణ్యాలతో ప్రయోగాలు చేస్తూ టాలెంట్ ను నిరూపించారు. తమ కృషి, పట్టుదల, క్రమశిక్షణతో అన్ని రంగాల్లో రాణిస్తూ బహుమతులు పొందడంతో పాటు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రశంసా పత్రాలు అందుకుంటున్నారు. వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

అలంపూర్, జనవరి 29 (జనం సాక్షి):
కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికిన సంపత్ కుమార్.
ఆలంపూర్ నియోజక వర్గం వడ్డేపల్లి మునిసిపాలిటీ చెందిన మాజీ కరణం చంద్రారెడ్డి కుమారుడు వెంకటేశ్వర రెడ్డి తన అనుచర వర్గంతో కలిసి ఈరోజు బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వారికి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి పట్టణ అధ్యక్షుడు చిన్ని బాబు పాల్గొన్నారు.



## డబ్బు మద్యం రహిత ఎన్నికలు నిర్వహించుకుందాం

**నీతి నిజాయితీ నిబద్ధత గల నాయకునికి పట్టం కడుదాం**
**అవినీతి రహిత పాలకవర్గాన్ని ఎన్నుకుందాం**
**జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆర్. పరమేశ్వర్**

చేర్యాల జనవరి 29 (జనంసాక్షి): ప్రజాస్వామ్య వ్యవస్థలో మరీ ముఖ్యంగా రాజకీయ పార్టీల ఎన్నికల ప్రక్రియలో ప్రజలే రాజులు రారాజులు అని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ అన్నారు. గురువారం చేర్యాల జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికలు ఢిల్లీ, హైదరాబాద్ స్థాయి ఎన్నికలు కావని ఇవి కేవలం గల్లీ స్థాయి ఎన్నికలు మాత్రమే కాబట్టి ప్రజా సమస్యలపై అవగాహన ఈ ప్రాంత అవసరాల కోసం నిరంతరం ప్రజల మధ్యలో ఉండి ప్రజల కోసం పనిచేసే నాయకులకే పట్టం కట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాని అన్నారు. రేపు జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు ద్వారా డబ్బు, మద్యానికి ప్రభావితులై ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మంచి నాయకున్ని ఎన్నుకోవాలని అన్నారు. డబ్బు మద్యానికి లోనై ఓటు వేస్తే ఐదు సంవత్సరాల పాటు ప్రజలు ఓడిపోయినట్లే అవుద్దని అన్నారు. ఈ ప్రాంతంలో ప్రాతినిధ్యం వహిస్తున్న అధికార పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి, ప్రతిపక్ష నాయకుడు అయినటువంటి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి లకు "క్యారెక్టర్, కండక్టు, కేపాబ్లిటీ, పబ్లిక్ తో కనెక్టివిటీ" కలిగిన అభ్యర్థులకే ప్రాధాన్యత ఇచ్చి టికెట్ కేటాయించి ప్రజల్లోకి పంపాలని విజ్ఞప్తి చేశారు. పోటీ చేసే అభ్యర్థులు ఇష్టారాజ్యంతోటి డబ్బులు వెదజల్లి ప్రజలను ప్రలోభపెట్టి ఎన్నికల్లో గెలిచినట్లయితే డబ్బు లేకుండా ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థి నైతిక విజయమని పట్టణ ప్రజలు, జేఏసీ భావిస్తుందని పేర్కొన్నారు. లేనిపోని ఆర్భాటాల్లోకి వెళ్లి అప్పుల పాలై జీవితాలలో కుటుంబాలను చితికిపోయేటట్లు చేసుకోవద్దని పోటీ చేసే అభ్యర్థులను కోరారు. ఎన్నికల్లో ఆర్థికపరమైనటువంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల నిర్వహణ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నియోజకవర్గ జేఏసీ నాయకులు అందె అశోక్, బుట్టి సత్యనారాయణ, గడిపే బాల నర్సయ్య, పోలోజు వెంకటాద్రి, ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, చందా శ్రీకాంత్, వలబోజు నర్సింహా చారి, నంగి కనకయ్య, గోమారపు నర్సయ్య,సిద్దిరాం భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలను సందర్శించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి



వీపనగండ్ల, జనవరి 30 (జనం సాక్షి) వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పార్వతమ్మ,ఉప సర్పంచ్ మధుగని బాలపీరు సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం ఎలా ఉంది? నాణ్యమైన భోజనం ఇస్తున్నారా? వంటశాలను పరిశు భ్రంగా ఉంచుతు న్నారా? వంటలు రుచికరంగా ఉంటున్నాయా అని అడిగి తెలుసుకు న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో పేద,మధ్యతరగతి విద్యార్థులకు ఆర్థిక భారం కాకూడదని ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు,నాణ్యమైన విద్య అందిస్తు న్నారని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే భయపడకుండా చెప్పాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం ఇవ్వడం లేదని ఆరోపణలతో పాఠశాలను సందర్శించారని, విద్యార్థులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకోవడానికి సందర్శించారని స్థానికులు అనుకుంటున్నారు.

## శివాలయమునకు ఒక కిలో15 తులాల వెండి నాగాభరణం అందజేత

**పాలెం గ్రామ పూర్వ విద్యార్థి దాతృత్వం**



నాగర్ కర్నూల్ జనవరి 29 (జనంసాక్షి):బిజినపల్లి మండలం లోని పాలెం గ్రామంలో వెలిసిన శ్రీ అలర్మెల్ మంగ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయానికి అనుసంధానం ఉన్న శివాలయంలో కొలువైన పరమ శివుడు శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి పాలెం పూర్వ విద్యార్థి హైదరాబాద్ వాస్తవ్యులు కుంభారతి మోహన్ బాబు, ఇందిర దంపతులు వారి కుమారులు రవిబాబు, మమత, రఘుబాబు, దీప్తి మహాశివరాత్రి పురస్కరించుకొని గురువారంనాడు 1.155.500 గ్రాముల (అక్షరాల ఒక కిలో ఒక వంద యాభై అయిదు వందల మిల్లీ గ్రాముల)వెండి నాగ పడగ ఆభరణంను ఆలయ అర్చకులు కేవీ చక్రపాణి కి ఆలయంలో అందజేశారు. గతంలో స్వామివారికి ముడుపు ఉన్నదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆభరణం విలువ దాదాపు 3.70.804/- రూపాయలుగా ఉన్నదని అన్నారు. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి వేద ఆశీర్వచనం, స్వామివారితీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ధర్మకర్త గాడి సురేందర్ ఆలయ సిబ్బంది ఆర్. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా నామినేషన్ల ప్రక్రియ

**జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**



పెబ్బేరు జనవరి 29 (జనం సాక్షి)
కేకమున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.
గురువారం కలెక్టర్ పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల కేంద్రాన్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిటర్నింగ్ అధికారులు పబ్లిష్ చేసిన ఎన్నికల నోటీస్ ఫామ్ 1 పరిశీలించారు. అనంతరం హెల్ప్ డెస్క్ లో నామినేషన్లు వేయడానికి వచ్చేవారికి కావాల్సిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఓటర్ జాబితాను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నామినేషన్ల స్వీకరణలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, స్వీకరించిన నామినేషన్లను ఎప్పటికప్పుడు 'టి-పోల్' వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసే వారికి సింబల్స్ ని చూపించాలని సూచించారు.
కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ పరిశీలనలో అనంతరం పెబ్బేరులోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ (జఱర్‌తీఱbబ్‌ఱశీ), సేకరణ (=వవజ్‌ఱశీ) మరియు ఓట్ల లెక్కింపు (జశీబఅ్‌ఱఅ) కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కొరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. విశాల ప్రదేశంలో సులువుగా అర్థమయ్యేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పటిష్టమైన బారికేడ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌ను స్వయంగా పరిశీలించి, భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర్లు రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

# సదాశివపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటన




**సదాశివపేట జనవరి 29(జనం సాక్షి)**
అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి సదాశివపేట మున్సిపాలిటీలో కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేసే వారి జాబితాను విడుదల చేశారు. మొత్తం 26 వార్డులకు 25 వార్డుల నుండి పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గురువారం విడుదల చేశారు.
వార్డుల వారిగా అభ్యర్థులు..
వార్డు 1: పిల్లోడి విశ్వనాథం
వార్డు 2 వ, ఎరుకల నర్సింలు
వార్డు 3, వ:రేణుక
వార్డు 4వ, ఎండీ. మోయిన్
వార్డు 5 వ, ఖాతేజా ఫాతిమా
వార్డు 7 వ, పాతదొడ్డి అనిత
వార్డు 8 వ, సిహెచ్ రేణుక
వార్డు 9 వ, బి. అరుణ్ కుమార్
వార్డు 10 వ, కండి నరసింహులు గౌడ్
వార్డు 12 వ, గోపి ప్రియాంక
వార్డు 13 వ, పిల్లోడి భవాని
వార్డు 14 వ, రాయపాడు స్వరూప
వార్డు 15 వ, గౌసియా బేగం
వార్డు 16 వ, కొత్తగొల్ల చంద్రశేఖర్
వార్డు 17 వ, ఎండి షాజీ
వార్డు 18 వ, ఆకుల నికిత
వార్డు 19 వ, పట్లూరి రోజా
వార్డు 20వ, మునిపల్లి అంజమ్మ
వార్డు 21, ఎండి వాజీద్



వార్డు 22 వ, పతనం విజయలక్ష్మి,
వార్డు 23 వ,వానగంటి లక్ష్మీ ప్రియ
వార్డు 24 వ, ఎండి కలీం
వార్డు 25 వ, కే. శంకర్ గౌడ్
వార్డు 26 వ, కావులే హారిక లకు పార్టీ టికెట్ ఇచ్చారు. 6వ వార్డు అభ్యర్థి ఎవరు అనేది ఇంకా పెండింగ్లో ఉంది. ఇకపోతే అభ్యర్థులందరూ తమ తమ వార్డుల్లో ప్రచారం వేగవంతం చేసే పనిలో నిమగ్నం అయ్యారు. స్థానిక సమస్యల పరిష్కారం, పట్టణ అభివృద్ధిని ప్రధాన ఎజెండాగా చేసుకొని కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల బరిలో దిగుతుందని నిర్మల జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చేర్యాల ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల స్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలు ప్రారంభం



చిలప్ చేడ్,29జనవరి జనంసాక్షి :
మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాలు గురువారం నాడు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి పి విట్టల్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రశాంత్ గ్రామ సర్పంచ్ అనిల్ ,ఉప సర్పంచ్ శ్రీరాములు ,వార్డ్ మెంబర్లు ,గ్రామస్తులు హాజరై, క్రీడా జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ గ్రామీణ స్థాయిలోని ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్ క్రీడోత్సవాలను నిర్వహిస్తోందని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ముందుండాలని సూచించారు. ఈ క్రీడోత్సవాల్లో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు. వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల అభివృద్ధి పరిషత్ అధికారి ప్రశాంత్ , మండల విద్యాధికారి విట్టల్, సర్పంచ్ అనిల్ ఉప సర్పంచ్ శ్రీరాములు ,అధికారులు, పీఈటీలు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 13వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి సురేష్

**అలంపూర్, జనవరి 29 ( జనం సాక్షి):**



అయిజ మున్సిపాలిటీలో 13వ వార్డుకు నామినేషన్ వేసిన సీఎం సురేష్. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి బయలుదేరి ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు ప్రకటించారు.

# నారాయణరెడ్డి కాలనీ 8 వార్డు కాంగ్రెస్

**- అభ్యర్థి భూమేష్ నామినేషన్**



**సంగారెడ్డి టౌన్ జనవరి 29 జనం సాక్షి**
సంగారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా నారాయణ రెడ్డి కాలనీ ఎనిమిదో వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భూమేష్ కౌన్సిలర్ అభ్యర్థిగా గురువారం సంగారెడ్డి మున్సిపాలిటీలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి భూమేష్ మాట్లాడుతూ ఎనిమిదో వార్డు ప్రజలు ఆశీర్వదించి కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. తూర్పు జగ్గారెడ్డి నిర్మల జగ్గారెడ్డి ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బలపరిచి నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణ్ సూచనలతో ముందుకు వెళ్తానని అన్నారు. ప్రజలకు మమేకమై ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ప్రజలు మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి కౌన్సిలర్ గా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి .సురేష్, లారెన్స్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# శ్రద్ధతో చదువుకోవాలి

**- జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మోజెస్**

**శ్రీరంగాపూర్ జనవరి 29 జనం సాక్షి.**
బుసిరెడ్డి పల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం శ్రీరంగాపూర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మోజెస్. ఫిజిక్స్ లెక్చరర్ వెంకటకృష్ణ. కెమిస్ట్రీ లెక్చరర్, కృష్ణమూర్తి గురువారం రోజున మన గ్రామంలో శ్రీరంగాపూర్ జూనియర్ కళాశాలకు వెళుతున్న 14 మంది విద్యార్థులకు సంబంధించిన వారి ఇండ్ల దగ్గరికి వెళ్లి విద్యార్థులు చదువుకు సంబంధించిన అంశాలను తల్లిదండ్రులతో అడిగి తెలుసుకున్నారు. ఈ 20 రోజులు చదువు చాలా కీలకమని విద్యార్థులు శ్రద్ధతో చదువుకోవాలని మంచి రిజల్ట్ సాధించాలని అన్నారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 15 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగబోతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేస్తూ, సాయంత్రం పూట ఐదు గంటల వరకు కళాశాల వద్ద స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నామని తెలియజేస్తూ విద్యార్థులను కళాశాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు.



# ప్రజారోగ్య రక్షణలో రాజీ పడొద్దు

**జిల్లా వ్యాక్సిన్ స్టోర్లో టీకాల నిల్వలు, పంపిణీ వ్యవస్థపై డీఎంహెచ్ఓ పరిశీలన**
**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్**



**నాగర్ కర్నూల్ జనవరి 29 (జనంసాక్షి):** జిల్లాలోని ప్రజలకు, ముఖ్యంగా మాతా శిశువులకు అందించే వ్యాక్సి నేషన్ ప్రక్రియలో ఎటువంటి లోపాలు ఉండకూడదని, నిల్వల నిర్వహణలో అత్యంత బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి కుమార్ నాయక్ ఆదేశిం చారు. గురువారం ఆయన జిల్లా వ్యాక్సిన్ స్టోర్‌ను సందర్శించి, టీకాల నిల్వలు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. వ్యాక్సిన్ల కొరత అనే మాట రాకుండా ముందస్తుగా ఇండెం ట్లు పంపాలని, అత్యవసర నిల్వలను ఎప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలని డాక్టర్ రవి కుమార్ నాయక్ స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు వంద శాతం వ్యాక్సినేషన్ దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆయన సూచించారు. జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ సురేష్ కుమార్, కళ్యాణ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ

**కోహెడ, జనవరి 29: ( జనం సాక్షి):-** మండలంలోని వరికోలులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర కాలమానిని(క్యాలెండర్)ను వినూత్నంగా రూపొందించారు. కాలమానిని పై భాగంలో ప్రభుత్వ లోగోతో పాఠశాల పేరు ముద్రించి, ఎడమ వైపు చదివే ప్రతి విద్యార్థి చిత్రాన్ని, మధ్యలో పాఠశాల భవనం చిత్రం, కుడివైపున ఆ విద్యార్థి చదివే తరగతి విద్యార్థులు, తరగతి ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయురాలితో కలిసి దిగిన చిత్రాలకు చోటు కల్పించారు. 2026 కాలమానిని(క్యాలెండర్), సెలవుల వివరాలు,




ముద్రించారు. కింది వైపు సంవత్సర కాలంలో పాఠశాలలో చేపట్టిన బోధన,బోధనేతర, సహ పాఠ్య కార్యక్రమాల ఫోటోలతో కాలమానిని అందంగా రూపొందించారు. మన బడిని మనమే కాపాడుకుందాం ప్రభుత్వ బడులను రక్షించుకుందాం అనే ట్యాగ్ లైన్ తో ముద్రించిన ఈ కాలమానిని గురువారం వరికోలు గ్రామ సర్పంచి సుదగోని దేవరాజు, ఏఎంసీ చైర్ పర్సన్ బోయిని నిర్మల– జయరాజు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చైర్ పర్సన్ శ్యామల, ఉప సర్పంచి కృష్ణారెడ్డి తదితరులు పాఠశాల క్యాలండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.కృష్ణవేణి మాట్లాడుతూ 2025 లో సాధించిన విజయాలను క్యాలెండర్ లో పొందు పరిచామని చెప్పారు. 2026 క్యాలెండర్ లో ప్రతి విద్యార్థి ఫోటోను పొందు పరచి తల్లితండ్రులకు, విద్యా వేత్తలకు నాయకులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, ఉప్పల్ రెడ్డి, ప్రభాకర్, సంగు రామకృష్ణ, ఉపేందర్, శ్రీనివాస్ జగదీశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.




# యూరియా బుకింగ్ యాప్‌ను వినియోగించుకోండి

**ఏవో డాకేశ్వర్ గౌడ్**



**వీపనగండ్ల, జనవరి 30 (జనం సాక్షి )** వీపనగండ్ల మండల కేంద్రంలోని వివిధ ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు యూరియా బుకింగ్ యాప్ ద్వారానే యూరియా కొనుగోలు చేయాలని సలహా ఇచ్చారు.జనవరి 29 తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం యూరియా కోసం రైతులు యాప్ ను వినియోగించుకోవాలని తెలిపినట్లు తెలిపారు. ఈ యూరియా యాప్ ను వినియోగించుకోవడం వలన చరవాణి ద్వారా యూరియాను బుక్ తీసుకోవచ్చని రైతులు క్యూలో నిల్చువలసిన అవసరం లేదని అన్నారు. జిల్లా పరిధిలో రైతులు యూరియా యాప్ లో బుక్ చేసుకోవడంతో ఏ ప్రాంతం డీలర్ నుండి అయినా యూరియా కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు.ఎకరం పొలం ఉన్న రైతుకు ఒకేసారి, 5 ఎకరాల లోపు ఉన్న రైతులకు రెండు దఫాలుగా యూరియా ఇస్తారని అన్నారు. రైతులు మొబైల్ నుండి యూరియా బుక్ చేసుకున్న తర్వాత వన్ టైం పాస్వర్డ్ వస్తుందని బుక్ చేసుకున్న ఫర్టిలైజర్ డీలర్ దగ్గరికి వెళ్లి ఓటీపీ తెలిపితే యూరియా బస్తాలను 24 గంటల లో పొందవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ అభిలాష్ రైతులు వైస్ వెంకటయ్య, తదితర రైతులు, ఫర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

**- మద్దూర్, కోస్గి నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్**



**నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి29(జనం సాక్షి):** జిల్లాలోని మున్సిపాలిటీలలో నామినేషన్ల ప్రక్రియ ను సజావుగా నిర్వహి ంచాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. రెండో రోజు గురువారం ఆయా మున్సిపాలిటీలలో నామినేషన్లు ఎక్కువ సంఖ్యలో దాఖలు అయ్యే అవకాశం ఉందని, అధికారులు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసుకో వాలన్నారు. గురువారం కలెక్టర్ జిల్లాలోని మద్దూరు, కోస్గి మున్సిపాల్టీలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా కేంద్రాల్లోని ఆర్వోలకు నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉప సంహరణ ప్రక్రియలకు సంబంధించి సలహాలు, సూచనలు ఇచ్చారు. హెల్ప్ డెస్క్ ద్వారా అభ్యర్థులకు ఉన్న అనుమానాలు, సందేహాలను నివృత్తి చేయాలన్నారు. కేంద్రాల్లో నామినేషన్ల పత్రాలను తెలుగు తో పాటు ఇంగ్లీష్ బాషలో ఉన్నవి కూడా అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని వార్డుల ఓటరు జాబితాలను ఉంచుకోవాలన్నారు. తొలి రోజు ఎన్ని నామి నేషన్లు దాఖలు అయ్యాయని ఆర్ వో లను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన నామినేషన్లను ఎప్పటికప్పుడు స్కాన్ చేసి టీ పోల్ అప్ లోడ్ చేయించాలని కమిషనర్ల ను ఆదేశించారు. ప్రీ స్క్రూటినీ, హెల్ప్ డెస్క్, నో డివ్ సర్టిఫికేట్ సెంటర్ ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయా మున్సిపాలిటీ లకు వంద మీటర్ల దూరంలోనే వాహనాలు నిలిపి అభ్యర్థులు వచ్చేలా పోలీసులు భద్రత చర్యలు చేపట్టాలన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థి వెంట ఒక ప్రతిపాదకుడు, ఒక సాక్షి మొత్తం ముగ్గురికే మాత్రమే కేంద్రం లోపలికి అనుమతించాలని కమిషనర్లకు సూచించారు. కోస్గి మున్సిపాలిటీ పై అంతస్తు భవనంలో భద్ర పరిచిన బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ నిర్వహణకు అవసరమైన అన్ని రకాల పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. కోస్గి లో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ ల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీల కమిషనర్లు శ్రీకాంత్, నాగరాజు, మేనేజర్లు, ఇంజనీర్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పులిమామిడి మమత

**సంగారెడ్డి, జనవరి 29( జనం సాక్షి )** సదాశివపేట మున్సిపాలిటీలో 2026 ఎన్నికల్లో పోటీ చేయడానికి 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పులి మామిడి మమత– రాజు వార్డు ప్రజలందరితో కలిసి గురువారం భారీ ఊరేగింపుతో నామిషన్ దాకలు చేశారు. పాతకేరిలోని పిఎంఆర్ గణేష్ మండపం నుండి వార్డు సభ్యులు నాయకులు, మిత్రులు శ్రేయోభిలాషులందరితో కలిసి బాణాసంచా కాలుస్తూ వార్డు గుండా ఊరేగింపుగా వెళ్లి పులిమామిడి మమత నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి జయశ్రీ కి అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు మాట్లాడుతూ.. 12 వ వార్డు అభ్యర్థి గా పోటీ చేస్తున్న పులిమామిడి మమత ను ఆశీర్వదించి భారీ మెజారిటీ తో గెలిపించాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వ్యవహరించారు. సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, మండల అధ్యక్షుడు చాట్ల సిద్దన్న, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, పద్మ మాణిక్యం, ఆంజనేయులు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిర్రు, ఈశ్వర్ మార్కండేయ దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ వెంకన్న బాబు (లడ్డు ), ముదిరాజ్ సంఘం



నాయకులు చాపల హనుమంతు, బంటు రవి, కంది మల్లేష్, నందు, నల్ల మల్లేశం, వెంకట్, చిదానందం, వైద్యం పవన్, గంట శివన్న, పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, గుణాకర్, చిన్న, తాటెల్మ రాము, చోటు, జబ్బార్, ఫహీం, షకీల్, జాంగీర్, ఖర్చర్ల హరీష్, సంగన్న, కోసిగె కృష్ణ, వినయ్, వేణు, వెంకటేశం, చీలం సురేష్, మనోజ్, అఖిల్, సోమ శంకర్, పరమేష్, సుభాష్, పరమదాసు, చింటూ, మరియు మహిళలు మాధవి, శశికళ, స్వరూప, ఉషాకిరణ్ యూత్ సభ్యులు, మార్కండేయ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఉద్యోగుల గోడపత్రిక విడుదల



**గద్వాల నడిగడ్డ,జనవరి 29(జనం సాక్షి):**
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ గద్వాల బ్రాంచ్ ఆవరణలో గురువారము 2026 ఫిబ్రవరి 12న దేశవ్యాప్తం సమ్మె గోడ పత్రికను ఎల్ఐసి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి రంగారావు, ఉద్యోగులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్ ఐసి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025, వి బి జి - రామ్ జి చట్టం,విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించాలని, కార్మిక,ప్రజా,రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర రాష్ట్ర కార్మికుల సంఘాల పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో మన జిల్లాలో ఉన్నటువంటి మొత్తం కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని, కార్మికులు,ఉద్యోగులు, ప్రజలు ,ప్రజాతంత్ర వాదులు, ప్రజా సంఘాలు ఈ సమ్మెకు సంపూర్ణం మద్దతు ఇవ్వాలని,2025 శీతాకాల పార్లమెంటు సమావేశాలు ముగిసే సమయంలో హడావుడిగా మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ నోటిపై చేసిందనీ, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబిజి రామ్ ది స్కీమ్ తెచ్చి రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపుతున్నదనీ, కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు అమలుతో 40 కోట్ల సంఘటిత , అసంఘటిత కార్మికులు, వారి కుటుంబాలు చితికిపోయేల, కార్పొరేట్లు లాభాలు ప్రోగేసుకోవడానికి మార్గం సుగమం చేస్తున్నారనీ,అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐ ఎల్ ఓ సిఫారసులను పూచిక పుల్లల తీసి పారేశారనీ ,హైర్ అండ్ ఫైర్ పద్ధతిని తీసుకొచ్చి పర్మనెంట్ ఉద్యోగాలకు మంగళం పాడుతున్నారని బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు అన్నారు. కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రుక్కనపల్లి తండా కేటవత్ భీమ్లా నాయక్ పై దాడి

## - వ్యక్తి పై కేసు నమోదు

**ఖిల్లా ఘనపురం , 29, జనవరి (జనం సాక్షి):**
ఖిల్లా ఘనపురం రైతు బీమ్లా నాయక్ పై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసిన ఎస్సై వెంకటేష్, వివారాలకు వెళితే మండల పరిధిలో ని రుక్కన్న పల్లి గ్రామాన్ని చెందిన బీమ్లానాయక్ తన వ్యవసాయ పొలం లో గురువారం చెట్లను కొడుతున్న సమయంలో అక్కడికి వచ్చిన కేటావత్ దేవుజా నాయక్ తన కుమారుడు భాస్కర్ నాయక్ లు ఇద్దరు కలసి బీమ్లా నాయక్ ను అసభ్య పదజలతో తిడుతూ ఒక్కసారిగా దాడి చేశారు, పాత కక్షలు మనసులో పెట్టుకొని దాడి చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు బాధితుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.



# ఆస్పత్రిలో నయిమ్ ని పరామర్శించిన ధ్యాప నిఖిల్ రెడ్డి

**ఊర్కొండ జనవరి 29, ( జనం సాక్షి ) ;** మండలంలోని ఊర్కొండ పేట గ్రామానికి చెందిన పోస్ట్ మ్యాన్ మహమ్మద్ నయిమ్ ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన మాదారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ అధ్యక్షులు ద్యాప నిఖిల్ రెడ్డి గురువారం రోజు నయిమ్ ని ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నయీమ్ సోదరుడు అలీం, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమి, నాయకులు వహీద్, మనోహర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మున్సిపాలిటీలలో జోరుగా నామినేషన్లు

## 16 వార్డులకు 40 నామినేషన్లు దాఖలు




**మక్తల్, జనవరి 29 (జనంసాక్షి)**
మక్తల్ మున్సిపాలిటీలలో ఆశావహులు గురువారం భారీ ఎత్తున నామినేషన్లు దాఖలు చేశారు. మున్సిపాలిటీలలో ఉన్న 16 వార్డులకు రెండవ రోజు 40 నామినేషన్లు దాఖలు అయ్యాయని మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు తెలిపారు. పార్టీ ల వారీగా దాఖలైన వివరాలు బిఎస్పి 6, బిజెపి 10, కాంగ్రెస్ 15, యంఐయం 1, బిఆర్ఎస్ 5, స్వతంత్రులు 3 నామినేషన్లు దాఖలు చేశారు.

# ఎర్రరాయిని తరలిస్తున్న వాహనాలపై జరిమానా

## అక్రమంగా మైనింగ్ దందా కొనసాగిస్తే దాడులు తప్పవు

## రఘుబాబు మైనింగ్ ఏడి సంగారెడ్డి

**న్యాల్ కల్, జనవరి 29, (జనం సాక్షి) :** నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మైనింగ్ కొనసాగిస్తే దాడులు, కేసులు, జరిమానాలు తప్పవని సంగారెడ్డి జిల్లా మైనింగ్ ఏడి రఘుబాబు హెచ్చరించారు. ఈ నెల16న న్యాల్ కల్ మండలం, గణేష్ పూర్ గ్రామం నుండి ఇతర ప్రాంతాలకు రెండు లారీలపై ఎర్రరాయిని అక్రమంగా తరలిస్తుండగా స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకొని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. రెవెన్యూ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు గురువారం ఒక్కో లారీపై రూ:15000 చొప్పున జరిమానా విధించడం జరిగిందని ఏడి తెలిపారు. టీఎస్15 వీ ఏ 8620, కే ఏ 56 5698 నెంబర్ గల రెండు వేరు వేరు లారీల్లోఎర్ర రాయిని అక్రమంగా తరలిస్తుండగా.. గుర్తించి స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకుని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన అనంతరం రెండు లారీలకు గాను రూ:30000 జరిమానా విధించినట్లు



మైనింగ్ ఏడి తెలిపారు. వసూలు చేసిన జరిమానాను రాష్ట్ర మైనింగ్ శాఖలో జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం, ప్రవేట్, అసైన్డ్, జాతీయ ఉత్పాదక మండలి, తదితర భూముల్లో అక్రమంగా మైనింగ్ కొనసాగిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఏడి రఘుబాబు స్పష్టం చేశారు.

# ఎంపీఓగా బాధ్యతలు స్వీకరణ



**వెల్దండ జనవరి 29 ( జనంసాక్షి ) :** ఐకెపి ఏపీఎంగా జంగయ్య గురువారం నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏపీఎంగా పనిచేసిన శ్రీదేవి వంగూరు మండలానికి ఏపీఎం గా బదిలీ చేయగా, కోడెర్ మండలంలో ఏపీయంగా పనిచేసిన జంగయ్య బదిలీపై వెల్దండ మండల కేంద్రానికి వచ్చారు. దీంతో ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన జంగయ్య ఆయా గ్రామాల వివో ఏలు లక్ష్మణ్,ఈశ్వర్,రాజు, నంద్యా, వనిత, శ్రీనిధి మేనేజర్ చందు, శాలువాలతో సన్మానించి సత్కరించారు.

# ప్రజలకు ఉపయోగకరమైన మొక్కలు పెంచండి

## - ఊరుకొండ ఎంపీడీవో కృష్ణయ్య

**ఊరుకొండ జనవరి 29 , (జనం సాక్షి ):**
ప్రజలకు ఉపయోగకరమైన మొక్కలను పెంచడం ద్వారా ఆరోగ్యాన్ని, స్వచ్ఛమైన గాలిని పొందవచ్చనీ ఇవి ఇంటి వాతావరణాన్ని శుద్ధి చేయడమే కాకుండా, చిన్నపాటి ఆరోగ్య సమస్యలకు సహజ నివారణలుగా పనిచేస్తాయని, పర్యావరణానికి కూడా మేలు చేస్తయని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామాన్ని గురువారం రోజు సందర్శించడం జరిగింది. గ్రామంలో పారిశుధ్యం పనులు, త్రాగునీరు సరఫరా విషయంలో ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా వివరాలు సేకరించి, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకొవాలని గ్రామ సర్పంచ్ వినీత ధర్మేందర్ రెడ్డికి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా



గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని ,పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి సంబంధిత ఉపాధ్యాయులకు తగు సూచనలు చేయుటకు తెలియజేయడం జరిగింది. అనంతరం గ్రామ నర్సరీని సందర్శించి లక్ష్యానికి అనుగుణంగా బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి అయినందున ప్రజలకు ఉపయోగకరమైన నర్సరీలో మొక్కలు పెంచుటకు నాణ్యమైన విత్తనాలు తెప్పించి నాటుటకు కూడా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ లకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి వినీత , ఉప సర్పంచ్ మాదు సాయికిరణ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాలస్వామీ,మల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సిబ్బందికి హెపటైటిస్- బివ్యాక్సిన్

**మల్దకల్ జనవరి 29 (జనంసాక్షి)**మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది అందరు హెపటైటిస్ బి వ్యాక్సిన్ గురువారంవేయడం జరిగింది.ఈ వ్యాక్సిన్ ను మూడు డోసులుగా తీసుకోవాలి,మొదటి డోస్ జనవరి 26 న,రెండవ డోస్ ఫిబ్రవరి-26 న మూడవ డోస్ జూన్ 26 న ఇవ్వడం



జరుగుతుంది.ఇందులో భాగంగా వైద్యాధికారులు పర్యవేక్షక సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు ఓపిసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్"క్రీడాకారుల ఎంపిక



చారకొండ,జనవరి29( జనంసాక్షి) మండలం జూపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఈ నెల 31న మండల స్థాయి"సీఎం కప్"క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని గురువారం ఎంపీడీవో శంకర్ నాయక్ ప్రకటనలో తెలిపారు.సీఎం కప్ కు హాజరయ్యే అభ్యర్థులు ఆన్లైన్ దరఖాస్తు ఫారం, ఆధార్ కార్డుతో ఎంఈఓ ఝాన్సీ రాణి దగ్గర ఆన్లైన్ చేయించుకోవాలని వారు సూచించారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న క్రీడాకారులు మండల స్థాయిలో సెలక్షన్ అయినా క్రీడాకారులు,నియోజకవర్గస్థాయిలో పాల్గొంటారని ఎంపీడీవో తెలిపారు.

## సి ఎం ఆర్ ధాన్యాన్ని వెంటనే డెలివరీ అయ్యేలా చూడాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ**



గద్వాల నడిగడ్డ,జనవరి 29(జనం సాక్షి); సియంర్ ధాన్యాన్ని వెంటనే డెలివరీ అయ్యేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మిల్లర్లకు ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలో తమ చాంబర్ నందు ఖరీఫ్ 2024-25, రబీ 2024-25 ధాన్యం డెలివరీ పై పాల్గొన్న 49 రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైస్ మిల్లులో నిలువ ఉంచిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లింగ్ చేసి సరఫరా చేయాలని మిల్లర్లకు ఆదేశించారు. ఖరీఫ్ 2024-25 ధాన్యం గడువు 16.02.2026, రబీ 2024-25 ధాన్యం గడువు 28.02.2026 తో ముగియ నుండి అని తెలిపారు. మిగతా సన్న బియ్యాన్ని నిర్దేశిత గడువులోపు డెలివరీ చేయాలని సూచించారు.సిఎంఆర్ రైస్ సమయానికి సరఫరా చేయడం ద్వారా పేదలకు ప్రభుత్వ పథకాల ద్వారా అందించే ఆహార భద్రతలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఉంటుందని ఆయన అన్నారు.సన్న బియ్యాన్ని సమర్థవంతంగా డెలివరీ చేయాలని సూచించారు.ప్రతి రైస్ మిల్లులో నిలువ ఉంచిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ స్వామి కుమార్,జిల్లా మేనేజర్ విమల, మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ అభివృద్ధికి రూ.30000 విరాళం

సిద్దిపేట, జనవరి 29 (జనం సాక్షి) సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయాన్ని వంగ రాజేశ్వర్ రెడ్డి సందర్శించి ఆలయ అభివృద్ధి పనుల కొరకు 30000 రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది అనంతరం మాట్లాడుతూ వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ఆలయ అభివృద్ధి పనుల కొరకు ఎలాంటి సాహాయ సహకారాలు అందిస్తా అని అన్నారు . ఈ కార్యక్రమం లో బాబు గురు స్వామి ,రాజు గురు స్వామి రాజేందర్ గురుస్వామి హ రఘు గురుస్వామి రాకేష్ గురుస్వామి అమర్ గంట స్వామి ,హమనోహర్ గదా స్వామి శేఖర్, కుందే తిరుపతి ,తదితరులు పాల్గొన్నారు.



## సిట్ నోటీసులపై నిరసన ర్యాలీ






మక్తల్, జనవరి 29 (జనంసాక్షి) ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఈ రోజు కేసీఆర్ కు నోటీసులు అందజేయడాన్ని నిరసిస్తూ నారాయణ పేట జిల్లా మక్తల్ పట్టణంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు నల్లజెండాలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం నివాసం నుండి నారాయణపేట క్రాస్ రోడ్డు వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ చావు అంచులకు వెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాగించినందుకు కేసిఆర్ కు సిట్ నోటిసులు ఇస్తున్నారా? తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దినందుకు ఇస్తున్నారా సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన్నందుకు కేసిఆర్ కు సిట్ నోటీసులు అందించారా? అని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటుకు ఓటు కేసులో జైలుకు వెళ్లి వచ్చిన నిందితుడని అలాంటి వ్యక్తి అవినీతి మచ్చలేని వ్యక్తి కేసీఆర్ కు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రతీకార చర్యలో భాగంగా సిట్ నోటీసులు జారీ చేయడం సిగ్గుచేటని ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఫేలాలను ఎండగట్టినందుకు మాజీ మంత్రి హరీష్ రావుకు నోటీసులు ఇచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టినందుకు కెటిఆర్ కు, మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇచ్చిందని అన్నారు. ఇలాంటి నోటీసులకు భయపడే నైజం బీఆర్ఎస్ నాయకులకు లేదని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు ఫోన్ ట్యాపింగ్ చేయటం లేదా అని ఆయన ప్రశ్నించారు. అక్రమ కేసులతో అణచివేయాలని చూస్తే ఈ రాష్ట్రం అగ్ని గుండం అవుతుందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం హెచ్చరించారు. సిట్ నోటీసులకు సరైన సమాధానం చెప్తామని స్పష్టంగా అధినేత బయటికి వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నరసింహా గౌడ్, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా, మక్తల్ పట్టణ అధ్యక్షుడు చిన్న హన్మంతు, నాయకులు కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి, జుట్ల శంకర్, చందాపూర్ అశోక్ గౌడ్, జె. సాగర్, ఈశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పేట మున్సిపాలిటీలో బిజెపి అభ్యర్థుల నామినేషన్



నారాయణపేట జనవరి 29(జనం సాక్షి):నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని 15,24,9,3,7 వార్డులకు బీజేపీ అభ్యర్థులు గురువారం నామినేషన్లు దాఖలు చేశారు.నిరాడంబరంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్ 9వ వార్డు డి.మల్లేష్ నామినేషన్ దాఖలు చేశారు.15వ వార్డు కు,పట్టణ బిజెపి కోశాధికారి హనుమంతు రావు చామకూర ,17వ వార్డు కల్పన రఘు రామయ్య 24 వ వార్డు కు మైనార్టీ మోరచ్చ రాష్ట్ర నాయకుడు మహమూబ్ అలీ సతీమణి రుక్సానా బేగం 3వ వార్డు నుంచి నామినేషన్లు దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,జిల్లా నాయకులు శ్యామ్ సుందర్ గౌడ్,మహబూబ్ అలీ,లక్ష్మీకాంత్,నక్క సత్యనారాయణ,కుమార్,ఉమాపతి గోపి,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. 3., 15వ వార్డు కు నామినేషన్ దాఖలు చేసిన లక్ష్మి, 4.:, 24వ వార్డు నామినేషన్ దాఖలు చేసిన







హనుమంతురావు
5:, 3వ వార్డు కు నామినేషన్ దాఖలు చేసిన రుక్సానా
6.,17వ వార్డుకు నామినేషన్ దాఖలు చేసిన కల్పన, 7., 9వ వార్డు నామినేషన్ దాఖలు చేసిన మల్లేష్



## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

మల్దకల్ జనవరి 29 (జనంసాక్షి)జాతీయ బాలికా దినోత్సవంను పురస్కరించుకొని గురువారం అమరవాయి ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లాస్థాయి మహిళా,శిశు సంక్షేమ శాఖ, జాతీయ బాలిక దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాలికలకు వారి హక్కులు,బాధ్యతలు, సమాజంలో నడుచుకునే విధానం,జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ వారు పాఠశాలలోని బాలికలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక, పాటలు,బాల్య వివాహంపై నృత్యాలు,లింగ వివక్షత పై స్కిట్లు,బాలిక గొప్పతనంపై కవితల రూపంలో విద్యార్థులు చక్కగా ప్రదర్శన ఇచ్చారు.ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ సునంద, ఆర్ ఐమహేంద్ర,ఏఎస్ఐ ఈశ్వరయ్య,డిసిపిఓ నరసింహ,సర్పంచ్ తూము కృష్ణారెడ్డి,ఉపసర్పంచ్ రంగన్న,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ ఉపాధ్యాయ బృందం విష్ణు,అనిత,సరిత, రుషిరాజు,ధనుంజయ, సుమలత,అక్షితుడు,రవి, అరుణ,ఈరన్న,ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



**గద్వాల నడిగడ్డ,జనవరి 29(జనం సాక్షి):** మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ ఎన్నికలపై గుర్తింపు పొందిన పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని ముందుస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల నియమావళి పాటించాలని సూచించారు.

నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేయడంతో పాటు నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్‌లను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియకు సంబంధించి, ఫారం--ఏ ను శుక్రవారం సాయంత్రం 5.00 గంటలలోపు సమర్పించాలన్నారు. ఫారం-బి (నామినేషన్ ఉపసంహరణ) ఫారమ్ ను ఫిబ్రవరి 3వ తేదీన మధ్యాహ్నం 3.00 గంటలలోపు సమర్పించవచ్చని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే పబ్లిక్ మీటింగ్స్,ర్యాలీలు,లౌడ్ స్పీకర్ల వినియోగానికి పోలీస్ శాఖ నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రచార వాహనాలు వినియోగించాలంటే సంబంధిత మున్సిపల్ కమిషనర్ అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థులకు ఎలాంటి సందేహాలున్న సంబంధిత అధికారులను అడిగితే తెలియజేస్తారన్నారు.ప్రవర్తన నియమావళి ప్రకారం ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు. ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు అభ్యర్థులు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపి పార్టీ ఒకటే గుర్తులు వేరు : బిఆర్ఎస్





**గద్వాల టౌన్ జనవరి 29 జనంసాక్షి**

గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గద్వాల పట్టణ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ మొదటి విడత అభ్యర్థుల జాబితా17వార్డులకు ప్రకటించిన డా.ఆంజనేయులు గౌడ్,బాసు హనుమంతు నాయుడు,బీఎస్ కేశవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నడుస్తున్న రాజకీయం ఒకటైతే గద్వాలలో నడుస్తున్న రాజకీయం ఒకటి. గద్వాలలో కాంగ్రెస్,బిజెపి ఒకటే పార్టీ గుర్తులు వేరు అయినప్పటికీ గద్వాల మున్సిపాలిటీలో పోటీచేసే అభ్యర్థుల గూడు కూడ ఒకటే.మూడు నాలుగు సర్వే రిపోర్ట్ లలో 37 వార్డులు బిఆర్ఎస్ పార్టీ కైవసం అని తెలిపారు.క్రిష్ణమోహన్ రెడ్డి,భరతసింహారెడ్డి నిలబెడుతున్న అభ్యర్థుల ఆశలు గల్లంతు అవబోతున్నాయి.వాళ్ళ దగ్గర మూటలుండొచ్చు,ముఠాలు ఉండొచ్చు మా దగ్గర అలాంటి వాళ్ళు లేరు అని అన్నారు. అందరం ఐక్యంగా ఉండి ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి,కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్తామని వారు పిలుపునిచ్చారు.గద్వాల మున్సిపాలిటీలోని వార్డ్ ల బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపుకు ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కష్టపడాలని సూచించారు.గద్వాల మున్సిపల్ గడ్డపై గులాబీ జెండా ఎగరవేసి,కేసీఆర్ కి,కేటీఆర్ కి బహుమతి ఇవ్వాలని అని అన్నారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్‌ను ఇంటికి సాగనంపి, కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేయడానికి తెలంగాణ ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పటేల్ జనార్దన్ రెడ్డి,కోటేష్,బీచుపల్లి,యూసఫ్,శ్రీరాములు,ఎండి మాజ్,ముజీబ్,నరసింహులు,రవి టౌన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి

**- అండర్ డ్రైన్ నిర్మాణం పనులు ప్రారంభం - సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి**



**సదాశివపేట జనవరి29(జనం సాక్షి )**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని సిడిసి చైర్మన్ గడిల రామిరెడ్డి అన్నారు.

గురువారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అండర్ డ్రైనేజ్ నిర్మాణం పనుల భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అండర్ డ్రైనేజ్ పనులను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పకుండా నెరవేరుస్తుందని ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్.బీసీ సెల్ మండల అధ్యక్షుడు డి. క్రిష్ణ,నాయకులు విజయభాస్కర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, మండల ఎక్స్ కో ఆప్షన్ ఖలీల్, వార్డు సభ్యులు యోహాను, మల్లేశం, మధు, కుమార్, జనార్దన్, నవీన్,గ్రా. వెంకటేశం, గ్రామ పెద్దలు శ్రీనివాసరెడ్డి, విఠల్ గౌడ్, చిలువరీ వెంకటేశం, విజయ్ కుమార్, చిన్న తదితరులు పాల్గొన్నారు.



## పశువుల సంక్షేమం సంరక్షణపై అవగాహన

**మల్లకల్ జనవరి 29 (జనంసాక్షి)**పశు సంక్షేమ పక్షోత్సవాలు 14నుండి 31వరకు పశు సంక్షేమ పక్షోత్సవాలలో భాగంగా గురువారం అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విష్ణు పాలవాయి పశు వైద్య అధికారిని డా ఉప,సర్పంచ్ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులందరికీ పశువుల సంక్షేమం,సంరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డా.శివానంద స్వామి ముఖ్య అతిథిగా హాజరై , విద్యార్థులకు పశువుల పట్ల ప్రతి భారత పౌరులకు కరుణ, దయ కలిగి ఉండి వాటి సంరక్షణకు కృషి చేయాలని, జంతు హింస చేయరాదని, పెంపుడు పశువులకు విధిగా టీకాలు వేయించి రోగాల బారిన పడకుండా కాపాడాలని కోరుతూ ఇందుకోసం రాజ్యాంగంలో 51 ఆర్టికల్ పొందుపరచడం జరిగిందని తెలిపారు.గద్వాల్ ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.యు ఆర్ రమేష్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు వన్య ప్రాణులు, ప్రకృతి సంపదను పరిరక్షిస్తూ పర్యావరాన్ని కాపాడాలన్నారు. విద్యార్థులు, గ్రామస్తులు, పాఠశాల అధ్యాపకులు శాఖ సిబ్బందిచే నినాదాలు ప్లే కార్డులు చేత బుని ర్యాలీ నిర్వహించి ప్రజలకు పశువుల సంరక్షణ, సంక్షేమం పై అవగాహన కల్పించారు. అనంతరం పశుసంవర్ధక శాఖ పశు గణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు చూడి పరీక్షలు, గర్భకోశ చికిత్సలు చేశారు. సర్పంచ్ టి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పశుపోషకులు ఈ ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ బి రంగన్న,ఎక్స్ ఎంపిటిసి గోపాల్ రెడ్డి,సెక్రటరీ భాస్కర్,ధరూర్ మండల పశు వైద్య అధికారి డా ఎన్ వెంకట్ రాజు,పశు వైద్య సిబ్బంది రాజేంద్ర,రాము, మధు,రామాంజనేయులు, గోపాలమిత్ర ఆంజనేయులు, పశుపోషకులు పాల్గొన్నారు..

## రాజకీయ పరీక్షలు.. భవిష్యత్తు ప్రణాళికలు



**పెబ్బేరు జనవరి 29 (జనం సాక్షి)**

భవిష్యత్తు ప్రణాళికలు రాజకీయ పరీక్షలు కొనసాగుతున్నాయి. పురపాలక ఎన్నికల్లో రోజుకు విచిత్రం కొనసాగుతుంది కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ప్రధానంగా పోటీలో ఉన్నాయి. నామినేషన్ల పర్వం నేటితో ముగియనుంది. దీంతో గత కౌన్సిల్లగా పార్టీలోనే కొనసాగుతున్నామని టికెట్ల కేటాయింపులో వివక్షత చూపిస్తున్నారని ఆశావాహులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. **జర్నల్ టాపిక్...** పెబ్బేరు పొరపాలక చైర్మన్ పదవి జర్నల్ కేటాయించడంతో ఏ నోట విన్న జర్నల్ టాపిక్ గా మారింది. ఎవరు చైర్మన్ అన్నదే అందరి నోటా వినపడితే అసలు ఎవరన్నది ఊహలకే పరిమితమైంది. రాజకీయంలో ఆరితేరిన ఉద్దండులు ఉన్నప్పటికీ ప్రజాబలం మేరకు నిర్ణయిస్తామని పార్టీ వర్గాలు చెబుతున్నారు. అంతర్గతంగా అంచనాలు ఉన్నప్పటికీ బహిర్గతం కావడానికి ఎంతో దూరంలో లేదు.

## నామినేషన్ దాఖలు

**పెబ్బేరు జనవరి 29 (జనం సాక్షి)**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పోటీ చేసే అభ్యర్థులు కార్యాలయ ప్రాంగణంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. రెండో రోజు గురువారం మున్సిపల్ 9వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మద్దతు దారుల తో నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 9వ వార్డు నుండి తనను వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. వార్డులో గత ప్రభుత్వంలో పేరుకుపోయిన పెండింగ్ సమస్యలన్నీ తనను గెలిపిస్తే వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.





## శ్రీ సమ్మక్క- సారక్క జాతరలో వంగ రాజేశ్వర్ రెడ్డి

**నంగునూరు,జనవరి 29 (జనం సాక్షి)**

నంగునూర్ మండలం అక్కెనపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా గురువారం రోజు వంగ రాజేశ్వర్ రెడ్డి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. జాతరను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో బాబు సంగు పురేందర్ ,సంగు సతీష్ ,సంపత్ యాదవ్ ,గుడి పవన్ రాజు పాల్గొన్నారు.

## అట్టహాసంగా 10 వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి విజయలక్ష్మి నామినేషన్



**జోగిపేట జనవరి29 (జనం సాక్షి)**

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని పదవ వార్డు టిఆర్ఎస్ అభ్యర్థివిజయలక్ష్మి నరసింహులు తన నామినేషన్ ను అట్టహా సంగవేశారు పట్టణంలోని పదవ వార్డ్ నుండి తన కార్యకర్తలతో బ్యాండ్ మేళాలు డప్పు చప్పుళ్ళు డిజె సౌండ్ లతో కార్యకర్తలు నినాదాలు, చేసుకుంటూ బాణా సంచాలను పేల్చు కుంటూ మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ వార్డులో ప్రజలు చేంజ్ కోరుతున్నారని అక్కడ ఎన్నో సమస్యలు కుంటుపడి ఉన్నాయని గెలిచిన వెంటనే వాటిని సత్వర పరిష్కారం చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రెండో రోజు జోరుగా కొనసాగిన నామినేషన్ల పర్వం



**సదాశివపేట జనవరి 29(జనం సాక్షి)**

సదాశివపేట మున్సిపాలిటీలో రెండవ రోజు ఎన్నికలలో నామినేషన్ ప్రక్రియ జోరుగా కొనసాగింది. పట్టణంలోని 26 వార్డులలో కౌన్సిలర్ అభ్యర్థుల ఎన్నికకు వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు 93 మంది నామినేషన్ దాఖలు చేశారు.



# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అదనపు ఎస్పీ





**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 29 (జనం సాక్షి):**

జిల్లాలోని నర్సాపూర్ పట్టణంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ గురువారం పరిశీలించారు. రెండవ రోజు కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా కొనసాగేందుకు తీసుకున్న భద్రతా ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, నర్సాపూర్ పట్టణంలో మొత్తం 12 వార్డులు, 24 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు వేయడంతో మంచి ఓటింగ్ శాతం నమోదైందని గుర్తు చేశారు. అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు భయభ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. నామినేషన్ కేంద్రం పరిసరాల్లో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వాహనాలను దూరంగా పార్క్ చేయాలని సూచించారు. ఎన్నికల అధికారులు, పోలీసుల సూచనలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని అదనపు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అదనపు ఎస్పీ వెంట నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి, నర్సాపూర్ ఎస్సై రంజిత్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## భాజపా అభ్యర్థిగా .. నామినేషన్ దాఖలు

**మెదక్, జనవరి 29 (జనంసాక్షి) :**

మెదక్ మున్సిపల్ 24 వ వార్డు నుండి భాజపా కౌన్సిలర్ అభ్యర్థిగా బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షుడు మందాపురం సతీష్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. అధికారులకు సంబంధిత ధ్రువపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ .. ప్రజలకు అందుబాటులో ఉంటూ,వార్డు అభివృద్ధి కీ కృషి చేస్తానన్నారు.



## చేర్యాలలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన సీపీ రష్మి పెరుమాళ్

**చేర్యాల (జనంసాక్షి) జనవరి 29 :**

చేర్యాల పట్టణ కేంద్రంలో మున్సిపల్ ఎలక్షన్స్ సందర్భంగా స్థానిక పాత ప్రభుత్వ ఆసుపత్రిలో నామినేషన్ కేంద్రాన్ని గురువారం సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా శాంతిభద్రతల విఘాతం కలగకుండా గట్టి భద్రతా చర్యలు చేపట్టామని,అలాగే అన్ని రాజకీయ పార్టీలు, నాయకులు, ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఎవరైనా ఎన్నికల కోడ్ ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మున్సిపల్ ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని రకాలు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సీఐ బానోత్ రమేష్, ఎస్సై వేముల నవీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## బాలల హక్కులను పరిరక్షించాలి

**సర్పంచ్ రమ్య భూమిరెడ్డి**

**అల్లాదుర్గం జనవరి 29 (జనంసాక్షి)**

బాలల హక్కులను పరిరక్షించడం అందరి. బాధ్యత అని మాందాపూర్ సర్పంచి రమ్య బూమిరెడ్డి అన్నారు. మండలంలోని మాందాపూర్ గ్రామంలో అంగన్ వాడి లెవెల్ మానిటరింగ్ అండ్ సపోర్టింగ్ కమిటీ మీటింగ్, వి,సి,పి,సి కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం నేరమన్నారు. బాల బాలికను పనిలో పెట్టుకోవద్దన్నారు. గ్రామానికి చెందిన ప్రభాకర్ శర్మ పంతులు తన బార్య జ్ఞాపకార్థం అంగన్ వాడి కేంద్రం నిర్మించుకోవడానికి ఒక గుంట భూమి దానం చేసినట్లు సిడిపివో తెలిపారు. కార్యక్రమంలో సిడిపివో పద్మలత. సూపర్ వైజర్ నాగమణి . ఉప సర్పంచ్ కృష్ణ,వార్డు సభ్యులు, మాజి ఎంపిటిసి ,దుర్గయ్య , నాయకులు భూమి రెడ్డి జగన్ అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# పొరపాటు లేకుండా నామినేషన్ల ప్రక్రియ



జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి







**వనపర్తి బ్యూరో జనవరి 29 జనంసాక్షి**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ పెబ్బేరులోని మున్సిపల్ కార్యాలయం, కొత్తకోటలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల కేంద్రాల్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిటర్నింగ్ అధికారులు పబ్లిష్ చేసిన ఎన్నికల నోటీస్ ఫామ్ 1 పరిశీలించారు. అనంతరం హెల్ప్ డెస్క్ లో నామినేషన్లు వేయడానికి వచ్చేవారికి కావాల్సిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఓటర్ జాబితాను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నామినేషన్ల స్వీకరణలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, స్వీకరించిన నామినేషన్లను ఎప్పటికప్పుడు 'టి-పోల్' (టీ పోల్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని సూచించారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసే వారికి సింబల్స్ ని చూపించాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ పరిశీలన ? పెబ్బేరు పురపాలికకు సంబంధించి పెబ్బేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ మహిళా కళాశాల, కొత్తకోట పురపాలికకు సంబంధించి కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామగ్రి పంపిణీ డిస్ట్రిబ్యూషన్, సేకరణ ,ఓట్ల లెక్కింపు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కొరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. విశాల ప్రదేశంలో సులువుగా అర్థమయ్యేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పటిష్టమైన బారికేడ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌ను స్వయంగా పరిశీలించి, భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర్లు రెవెన్యూ, అధికారులు ఉన్నారు.

# రెండవ రోజు 57 నామినేషన్లు





**తూప్రాన్ జనవరి 29 ( జనం సాక్షి):::**

తూప్రాన్ మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికలలో నామినేషన్ల స్వీకరణ రెండవ రోజు 57 నామినేషన్లు వచ్చాయని తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు బిజెపి నుండి ఎనిమిది బిఆర్ఎస్ నుండి 29 బిఎస్పి నుండి ఒకటి ఇండిపెండెంట్ నలుగురు నామినేషన్ వేశారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో భారీ వృద్ధులతో భారీ ఊరేగింపులతో మున్సిపల్ కార్యాలయానికి వచ్చి నామినేషన్ వేశారు మాజీ మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్ తన భార్య రజనీతో ఒకటో వార్డు లో నామినేషన్ వేశారు మాజీ కౌన్సిలర్ బొంది అరుణ వెంకట్ గౌడ్ 12వ వార్డులో నామినేషన్ వేశారు. 15వ వార్డు లో కొడిప్యాక అన్నపూర్ణ నారాయణ గుప్తా నామినేషన్ వేశారు .మాజీ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ 5 వార్డు నుంచి చింతల దశరథ రెండవవాడు 12వ వార్డు నుండి బొడ్డు రమ్య శ్రీహరి 12వ వార్డు నుండి గజ్జల కృష్ణ మూడో వార్డు నుండి మాజీ కౌన్సిలర్ కుమ్మరి ప్రియాంక ఐదో వార్డు నుండి నామినేషన్ వేశారు తూప్రాన్ కు చెందిన శుభమస్తు బట్టల దుకాణం యజమాని బుక్క స్రవంతి విజయ్16 వార్డు నుండి తన అనుచరులతో నామినేషన్ వేశారు. బ్యాండ్ మేళాలు డబ్బు చప్పులతో నినాదాలు చేస్తూ అభిమానులతో నామినేషన్ వేశారు.





## ముంగి కూడలి వద్ద వీధి దీపాల ఏర్పాటు

**- నేడు ఎంపీ చేతుల మీదుగా ప్రారంభం**

**న్యాల్ కల్, జనవరి 29, (జనం సాక్షి) :** అల్లాదుర్గం - మెటల్ కుంట రోడ్డు, న్యాల్ కల్ మండలం. ముంగి ప్రధాన కూడలి వద్ద ఎట్టకేలకు వీధి దీపాల ఏర్పాటుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ అధికారులు దృష్టి సారించారు. గ్రామ పంచాయతీ నిధుతో కూడలి వద్ద హై మాస్ట్ స్తంభానికి నాలుగు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. దశాబ్ద కాలంగా ప్రధాన కూడలి వద్ద ఉన్న వీధి దీపాలకు మరమ్మతులు చేపట్టకపోవడం, దీపాలను ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు, చిరు వ్యాపారులు ఒకింత ఇబ్బందులకు గురయ్యారు. ఎట్ట కేలకు స్థానిక సర్పంచ్ అరుణా శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి భీమ్ రావ్ ల చొరవతో వీధి దీపాలను ఏర్పాటు చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేశారు. స్థానిక జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కార్ చేతుల మీదుగా వీధి దీపాలను ప్రారంభించేందుకు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లలను సిద్ధం చేశారు.

## 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోతారాజ్ రచన ధనరాజ్ నామినేషన్

**తూప్రాన్ జనవరి 29 ( జనం సాక్షి):**



మున్సిపల్ ఎన్నికలలో భాగంగా తూప్రాన్ మున్సిపాలిటీలో 14వ వార్డు నుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా పోతారాజ్ రచన ధనరాజ్ గురువారం నామినేషన్ వేశారు. అంతకముందు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ర్యాలీగా స్థానిక మున్సిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రం లో రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను దాకలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలలో చేసిన సంక్షేమ పథకాలు, పార్టీ పై ఉన్న నమ్మకమే తమ గెలుపుకు నాంది అని అన్నారు. కౌన్సిలర్ గా సేవచేసే అవకాశం కల్పిస్తే అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## జిల్లా కేంద్రానికి చేరుకున్న మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 29 (జనం సాక్షి):**

ఎన్నికల నియమాల్లో భాగంగా మెదక్ జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు టి రవి కిరణ్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు టి రవి కిరణ్ కు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. జిల్లాలో ఎన్నికల తీరును, మున్సిపాలిటీలను, మున్సిపాలిటీలో వార్డుల గురించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సాధారణ పరిశీలకులు రవి కిరణ్ కు వివరించారు. సాధారణ పరిశీలకులు మెదక్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో జరిగే ఎన్నికల సరళిని పరిశీలించనున్నారు. అనంతరం మెదక్ మున్సిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు సిబ్బంది ఉన్నారు.





## అప్పాజీపల్లిలో విద్యుత్ అధికారుల ప్రజా బాట

**మెదక్, జనవరి 29 (జనం సాక్షి):** కౌల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామంలో ప్రజబాట కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్. ఈసందర్బంగా గ్రామంలో ప్రతి వార్డులో తిరిగి విద్యుత్ సమస్యలు వార్డు సభ్యులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో కొత్తగా సింగిల్ ఫేస్ 15 కేవీ ట్రాన్స్ఫర్ లు విద్యుత్ తీగల బిగింపు కొత్త కరెంటు పోల్స్ లో వోల్టెజ్ గురించి అధికారులకు తెలిపారు. దానికి అధికారులు సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ మహమ్మద్, లైన్ ఇస్పెక్టర్, లైన్మెన్ రాధాకృష్ణ,సిబ్బంది నజీర్, సిబ్బంది పంచాయతీ సెక్రటరీ పణింద్ర కృష్ణా ఉపసర్పంచ్ చలం నర్సింలు వార్డు సభ్యులు సదాల నర్సిములు, రామాంజనేయులు, కదూరి సుశీల, మానేపల్లి సావిత్రి, గ్రామ ప్రజలు కొంగోటి వీరేశం రామమ్మా షేకులు, నేరల్ల శేకులు, దాది రమేష్, బాగాయల పోచయ్య, కిష్టయ్య, కొరంపల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## తుక్కాపూర్‌లో మల్లారెడ్డి హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం



**మెదక్, జనవరి 29 (జనం సాక్షి):** సూరారం మల్లారెడ్డి హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవడం శుభ సూచకం అని గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లారెడ్డి హాస్పిటల్ వైద్య సిబ్బంది బిపి, షుగర్ టెస్టులను చేసి ఉచితంగా మందులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ఉప సర్పంచ్ ఆరె రవీందర్, వార్డు సభ్యులు సుధాకర్, మమతా శ్రీనివాస్, చంద్రకల రాజప్ప, నవీన్, గంగయ్య,అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మల్లయ్య, గ్రామస్తులు మల్లప్ప, ప్రభాకర్, రామయ్య,లింగప్ప,డీలర్ శివ శంకర్, రామకిష్టయ్య, శ్రీశైలం,శివాజీ, ఆయలి శేఖర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్వరగా ప్రహరీ నిర్మాణం చేపడతాం

**- పీజీఎం సర్పంచ్ నవీన్**

**శివ్వంపేట జనవరి 29 జనంసాక్షి:** పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రావోద్దనే సదుద్దేశ్యం ప్రహరీ గోడ నిర్మాణానికి పునుకున్నామని పెద్దగొట్టిముక్ల సర్పంచ్ మోకాళ్ల నవీన్ అన్నారు. ఉపాధిహామీ నిధులు రూ.10 లక్షలతో చేపడుతున్న జడ్పీ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను గురువారం సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్బంగా నవీన్ మాట్లాడుతూ విద్యార్థుల భద్రత కోసం ప్రహరీ నిర్మాణం అవసరం ఉందని గతంలో నివేదికలను పంపించడం జరిగిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అల్లాడి ఆంజనేయులు, పాఠశాల చైర్మన్ బేరి లావణ్య, ఎచ్ఎం సురేష్, మాజీ ఎంపీటీసీ సెగూరి మహేష్ గౌడ్, వాకిటి వీరారెడ్డి,మురళీరెడ్డి,మంగలి ఆంజనేయులు,అల్లాడి వీరేష్, లాలోళ్ల నవీన్, చెత్రి మల్లమ్మ, మంత్రి వైష్ణవి, హరీష్, సెగూరి లత, చాకలి లక్ష్మీ, సామల వెంకటేష్ పాల్గొన్నారు.



# భూ నిర్వాసితులకు ఎకరాకు రూ. 40 లక్షలు చెల్లించాలి

అజాలాపురం లో ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం గ్రామసభ

**వెల్దండ జనవరి 29 ( జనంసాక్షి ) :** వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ సిద్ధగోని రమేష్ గౌడ్ అధ్యక్షతన కేఎల్ఐ ఉపకాల్వల నిర్మాణం లో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితులు మాట్లాడుతూ.. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డీ–82 ప్రధాన కాలువల నుంచి చేపట్టే ఉపకాల్వల నిర్మాణాల కోసం తమ భూమి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాము స్పష్టం చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఆర్.ఆర్. ఆర్ , హెచ్ఎండిఏ సమీపంలో ఉన్న తమ భూములకు ఎకరాకు రూ. 40 లక్షల చెల్లించాలని



కోరారు. దీనికి స్పందించి ఉప తహసిల్దార్ కార్తీక్ రావు వారి డిమాండ్లను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు.

## వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- సర్పంచ్ మురళి గౌడ్**



**శివ్వంపేట జనవరి 29 జనంసాక్షి :** గ్రామాలలోని పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, సామాన్య ప్రజలకు సేవలందించాలనే ఉద్దేశ్యంతో వారు ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ బుర్ర మురళీ గౌడ్ అన్నారు. గురువారం డాక్టర్ సంతోష్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామస్థుల సౌకర్యార్థం ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా సర్పంచ్ మురళీ గౌడ్ మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా సేవలందించాలని ప్రైవేట్ వైద్యులు ఆలోచించండం గొప్ప విషయమన్నారు. ఇటువంటి వైద్యం శిబీరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు హంసాన్ పల్లి నర్సింహారెడ్డి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి, మాజీ చైర్మన్ పిల్లి మధు, హంసాన్ పల్లి చంద్రశేఖర్ రెడ్డి,పెద్దపులి ఆంజనేయులు, పెద్దపులి సతీష్, గుర్రాల బాలేష్, దాసరి బుచ్చి బాలేష్, యూత్ అధ్యక్షులు బాసంపల్లి నర్సింలు గౌడ్, దాసరి కృష్ణ, మోనెగారి సత్తయ్య, పెద్దపులి శంకర్, దాసరి బాలయ్య,పిల్లి మధు, మస్కురి కన్నయ్య,తలారి అశోక్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా పశువైద్య పశు సంవర్ధక శాఖ సహకారంతో

## జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు చికిత్స శిబిరం

**కొత్తపల్లి జనవరి 29 (జనం సాక్షి)**

కొత్తపల్లి మండలం నిడ్జింత గ్రామంలో పాడి పశువులలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ కార్యక్రమంలో రజిత శ్రీనివాస్ రెడ్డి కోరారు. పశువులలో గర్భకోశ సంబంధిత వ్యాధులు, పాల ఉత్పత్తి పెరుగుదల, కృత్రిమ గర్భధారణపై రైతులకు డా.శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కృష్ణా రెడ్డి, విజయ్ కుమార్, శ్రీనివాస్, డాక్టర్ మధుసూదన్ గౌడ్ ఈవో డాక్టర్ సబిత, డాక్టర్ విశాల, వి ఏ దేవేందర్ సూపర్వైజర్ విజయ్ కుమార్ గోపాల మిత్రులు, వేంకట్ , రామ్ చెందర్, మల్లేష్ ,రమేష్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హిమబిందు, వ్యవసాయ అధికారి హైమావతిలకు ఉత్తమ అవార్డు



**- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన సన్మానం**

**శ్రీరంగాపూర్ జనవరి 29 జనం సాక్షి.** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఉత్తమ అవార్డు పొందిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హిమబిందు , వ్యవసాయ అధికారి హైమావతి,గారిని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రజెంట్ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ఐ హిమబిందును, వ్యవసాయ అధికారి హైమావతిని, ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి చర్ల శ్రీహరి రాజు, తెలుగు విష్ణు రామచంద్ర యాదవ్ బహుజన రమేష్ వార్డు మెంబర్ నవీద్, వార్డు మెంబర్ బొక్కలయ్య, రామరాజు, అబ్దుల్ సమీద్ ,రాజ వర్ధన్ ,ఆంజనేయులు, చంద్రశేఖర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేటి నుంచి కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు





**తెలంగాణ మలిదశ ఉద్యమంలో జాతీయస్థాయిలో ప్రసిద్ధి**

నంగునూరు, జనవరి 29 (జన సాక్షి)
సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లిలో సెంటిమెంట్ దేవునిగా ప్రసిద్ధి చెందిన వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సుమారు ఎనిమిది దశాబ్దాల కిందట సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లిలో వెంకటేశ్వర స్వామిని ప్రతిష్టించారు. అప్పటి నుంచి భక్తుల పాలిట కొంగు బంగారంగా వెంకటేశ్వర స్వామి ఆలయం వెలుగొందుతోంది. నేటి నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి తెలంగాణ ఉద్యమ నాయకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సెంటిమెంట్ దేవునిగా తెలంగాణ ఉద్యమ సమయంలో జాతీయ స్థాయిలో విశేష ప్రాచుర్యం పొందారు. ఉద్యమ సమయంలో తీసుకున్న నిర్ణయాలన్నీ ఈ దేవాలయంలో మొదట పూజ చేసిన తర్వాత కావడం విశేషం. తెలంగాణ మలిదశ ఉద్యమం 2001లో టీఆర్ఎస్ ఏర్పాటుతో ప్రారంభమై ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. కేసీఆర్ 2001 ఏప్రిల్ 27 వ తేదీన కోనాయిపల్లి వెంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేసిన తరువాతనే హైదరాబాద్ వెళ్ళి తెలంగాణ రాష్ట్ర సమితి(టీఆర్ఎస్)ని స్థాపించారు.

**పసరు వెంకటేశ్వరుడిగా ప్రసిద్ధి చెంది...**

ఎనిమిది దశాబ్దాల కిందట నిర్మితమైన ఆలయంలో విశేష ప్రాచుర్యం పొందిన వెంకటేశ్వర స్వామి మొదట్లో పసరు మందు వెంకటేశ్వరుడిగా పేరు పొందారు. కోనాయిపల్లి గ్రామానికి చెందిన గూడెపు ఎల్లారెడ్డి అనే వ్యక్తికి వెంకటేశ్వరుడు కలలో కనిపించి వివిధ రోగాల నివారణకు చెట్ల పసరు మందు గురించి చెప్పి అంతర్ధానం అయ్యాడట. వెంటనే మెలకువ వచ్చిన ఎల్లారెడ్డి తనకు కలలో చెప్పిన ఆనవాళ్ళ ప్రకారం అడవికి వెళ్ళి చెట్ల ఆకులు, బెరడు సేకరించి ప్రజలకు అందివ్వడం ప్రారంభించారు. ఈ మందును స్వీకరించిన వారి రోగాలు నయమవడంతో మందుకు గిరాకీ పెరిగింది. మొదట్లో పసరు మందును ఉచితంగా అందించారు. దూర ప్రాంతాల నుంచి రోగులు రావడంతో రద్దీ పెరిగింది. దీంతో కోనాయిపల్లి పసరు మందు కోనాయిపల్లిగా ప్రసిద్ధి చెందింది. రద్దీని క్రమబద్ధీకరించేందుకు గ్రామస్తులు సమావేశమై పసరు మందుకు రుసుము వసూలు చేశారు. అలా వసూలైన సొమ్ముతో కోనాయిపల్లిలో ఎనిమిది దశాబ్దాల కిందట వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించారు. అప్పటి నుంచి మాఘమాసం శుద్ధ ద్వాదశి నుంచి మూడు రోజులు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు.

**కేసీఆర్ సెంటిమెంట్ ఆలయం.. జాతీయ స్థాయిలో ప్రసిద్ధి**

ఎనిమిది దశాబ్దాలుగా భక్తుల కోరికలు తీర్చే కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు సెంటిమెంట్ దేవునిగా విశేష ప్రాచుర్యం పొందారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ ఆలయం జాతీయ స్థాయిలో ప్రఖ్యాతి చెందింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1985 సంవత్సరంలో రాష్ట్ర శాసన సభకు జరిగిన మధ్యంతర ఎన్నికల్లో కేసీఆర్ కోనాయిపల్లి వెంకటేశ్వరాలయంలో నామ పత్రాలను స్వామి వారి పాదాల వద్ద పెట్టి, పూజలు చేసి వెళ్ళి సిద్ధిపేట స్థానం నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా నామినేషన్ వేసి మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పటి నుంచి కేసీఆర్ ఏ పని అయినా ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన తరువాతనే ప్రారంభించడం అనవాయితీగా మారింది. ప్రతి ఎన్నికల్లో ఈ ఆలయంలో పూజలు చేసిన తరువాతనే నామినేషన్ వేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కరవు మంత్రిగా, రవాణా శాఖ మంత్రిగా, శాసన సభ ఉపసభాపతిగా పని చేశారు. ఈ పదవుల్లో బాధ్యతలను తీసుకునే ముందు ఈ ఆలయంలోనే పూజలు చేశారు. 2001 ఏప్రిల్ 27 వ తేదీన ఈ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన తరువాతనే శాసన సభ ఉపసభాపతి పదవికి, శాసన సభ్యత్వానికి, తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఉద్యమించేందుకు తెలంగాణ రాష్ట్ర సమితి(టీ ఆర్ ఎస్)ని స్థాపించారు. హైదరాబాద్ లోని జల దృశ్యం కేంద్రంగా కే సీ ఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ఆధ్వర్యంలో 13 ఏళ్ల పాటు ఉద్యమం కొనసాగి 2014లో తెలంగాణ ఉద్యమం కొనసాగింది. ఉద్యమ సమయంలో తీసుకున్న కీలక నిర్ణయాలన్నీ ఈ ఆలయంలో పూజలు చేసిన తరువాతనే తీసుకోవడంతో సెంటిమెంట్ దేవాలయంగా జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఈ ఆలయం ప్రసిద్ది చెందింది. తెలంగాణ ఉద్యమ సమయంలో శాసన సభకు జరిగిన ప్రతి ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ తరపున పోటీ చేసిన అభ్యర్థులు అందరూ ఈ దేవాలయంలో పూజలు చేసిన తరువాతనే నామినేషన్ వేశారు. 2001 లో సిద్ధిపేట స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ప్రచారానికి వచ్చిన అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు కూడా ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడం అన్వాయితీగా వస్తోంది.

**లిప్రత్యేక రాష్ట్రంలో నూతనంగా నిర్మితమై..లి**

తెలంగాణ ఉద్యమానికి సెంటిమెంట్ దేవాలయంగా ప్రఖ్యాతి పొందిన కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి హోదాలో రెండు సార్లు 2018, 2023 సంవత్సరాల్లో సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన తర్వాత గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. కేసీఆర్ ఆకాంక్షల మేరకు ఆగమ శాస్త్ర నియమాలకు అనుగుణంగా పాత ఆలయం స్థానంలో విశాలమైన దేవాలయాన్ని నూతనంగా నిర్మించారు. రాజగోపురం, విశాలమైన ఆలయ మండపం, స్వామి వారి గర్భగుడి, పద్మావతి అమ్మవారు, గోదాదేవి ఆలయాలను నిర్మించారు. స్వామివారి గర్భగుడికి ఎదురుగా గరుత్మంతుడి ఆలయాన్ని నిర్మించారు. ఆలయంలో ప్రత్యేకంగా ఆంజనేయుడిని ప్రతిష్టించారు. మండపానికి రాజగోపురానికి మధ్య ఎత్తయిన ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించారు. ప్రత్యేకంగా హోమగుండం నిర్మించారు. ఆలయం వెనుక వైపు గ్రామంలో ఆలయానికి సంబంధించిన రెండెకరాల స్థలంలో స్వామివారి కళ్యాణమండపాన్ని నిర్మించారు. ఇందుకోసం రూ.నాలుగు కోట్లను వెచ్చించారు.

**లినేటి నుంచి మూడు రోజులు బ్రహ్మోత్సవాలులి**

పునర్నిర్మితమైన ఈ ఆలయంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చతుర్థ బ్రహ్మోత్సవాలు నేటి నుండి ఫిబ్రవరి ఒకటవ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. శుక్రవారం ఉదయం ఎనిమిది గంటల నుండి విశ్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యహావాచనం, అంకురార్పణ, రక్షాబంధనం, ధ్వజారోహణం, దేవత ఆహ్వానం, నిత్య హోమం నిర్వహిస్తారు అనంతరం మధ్యహ్నం 12 గంటలకి శ్రీభూనీళా సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహిస్తారు. సాయంత్రం ఆరు గంటల నుండి ద్వారతోరణ ధ్వజకుంభారాధన నిత్య హోమం తీర్థ ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు చేపడతారు. ఈనెల 31వ తేదీన ఉదయం ఎనిమిది గంటల నుండి అభిషేకం ద్వారతోరణ ధ్వజ కుంభారాధన, సుదర్శన హోమం పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం ఏడు గంటల నుండి నిత్యహోమం, మంగళ శాసనం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు చేపడతారు. ఫిబ్రవరి ఒకటవ తేదీన ఉదయం ఆరు గంటల నుండి స్వామివారికి అభిషేకం, నిత్య హోమం, మహాపూర్ణాహుతి, బలిహరణం, చక్రస్నానం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటల నుంచి ద్వాదశారాధన, సప్తవర్ణాలు ఏకాంత సేవ ఆశీర్వచనం ఉత్సవ సమాప్తి వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. మూడు రోజులపాటు ప్రతిరోజు మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు చేపడతామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# భూగర్భ జలాల రక్షణ అందరి బాధ్యత

జిల్లాలోని ప్రజలకు భూగర్భ జలాలను కాపాడుకునే విషయంపై శిక్షణ తీసుకున్న వారందరూ అవగాహన కల్పించాలని సూచించారు. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు రీజనల్ డైరెక్టర్ జ్యోతి కుమార్ మాట్లాడుతూ సాంకేతికపరంగా భూగర్భ జలాలను కాపాడుకోవడం,వీటికి ఎదురయ్యే సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో తెలియజేయడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. భూగర్భ జలాలను కాపాడుకునే విషయంలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని, ఫలితంగా భవిష్యత్తులో నీటి ఎద్దడిని నివారించేందుకు అవకాశం కలుగుతుందన్నారు.ఈ సందర్భంగా కేంద్రీయ భూగర్భ జలమండలి ఆధ్వర్యంలో ముద్రించిన బుక్లెట్లను,జిల్లా రీఛార్జ్ మ్యాపులను అతిథులు విడుదల చేశారు. కార్యక్రమంలో సిజిడబ్ల్యూబి శాస్త్రవేత్తలు మాధవ్, వెంకటగిరి,యాదయ్య, జిల్లా భూగర్భ జల శాఖ డీడీ మోహన్,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులు వెంటనే ప్రారంభించాలి



వెంటనే ప్రారంభించాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాయిచెడ్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 61/1లో ఉన్న ప్రభుత్వ భూమి 25 ఎకరాల్లో ఈ పాఠశాల నిర్మాణాన్ని చేపట్టనున్నారు.
స్థల పరిశీలన సందర్భంగా పాఠశాలకు అవసరమైన రహదారి సౌకర్యాలు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజ్ తదితర మౌలిక వసతులపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. నిర్మాణ పనులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ముందుగానే కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో అత్యాధునిక హంగులు, ఆధునిక వసతులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నిర్మాణ పనులకు సంబంధించి ఎలాంటి భూవివాదాలు లేదా పరిపాలనా అడ్డంకులు తలెత్తకుండా రెవెన్యూ అధికారులు సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ ప్రాజెక్టు సజావుగా అమలయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో విద్యా మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన నివాస విద్య అందించడమే లక్ష్యంగా జిల్లా పరిపాలన కృషి చేస్తోందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.
జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి, ఉప్పునుంతల తహసిల్దార్ అద్దంకి సునీత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మైసమ్మ గుడి వద్ద జూదం

రూ.46,852 నగదు మరియు 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారు బాసరం కృష్ణ, హట్కారి బాజీరావు, కాంచరీ సత్యం, కలల్లి సాయగౌడ్, పెద్దపర్వాణి సంగమేష్, అవులుదగిరి లింగం, అశేల్లి యాదగిరి గా పోలీసులు గుర్తించారు. వారిని శంకరంపేట్ (ఏ) పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి చర్యల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తప్పు మార్గాలు ఎంచుకోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

